ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 360 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 7 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# సంతకమైనా తమిళంలో చేయండి

### నేతల తీరుపై మోదీ ఆశ్చర్యం
### డీఎంకే లీడర్స్‌పై మోదీ కామెంట్స్!
### రామేశ్వరంలోని పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభం
### ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడు పర్యటన
### గైర్హాజరైన స్టాలిన్



**రామేశ్వరం, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం):** తమిళనాడుకు కేంద్రం నిధులు పెంచినప్పటికీ కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామని తెలిపారు. 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందని వెల్లడించారు. రామేశ్వరంలోని పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, డీఎంకే ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.
వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని, అప్పుడే తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు. తమిళ భాష, సంస్కృతిని ప్రపంచ నలుమూలలా విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కొందరు నేతలు సంతకాలను తమిళంలో చేయకపోవడం పట్ల ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కనీసం వాటినైనా తమిళంలో చేయాలని విజ్ఞప్తి చేశారు.

#### ఇంజినీరింగ్ అద్భుతం

21వ శతాబ్దంలో నిర్మించిన ఇంజినీరింగ్ అద్భుతం పాంబన్ వంతెన అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెన ఆధునీకీకరణ డిమాండ్ దశాబ్దాల నుంచి ఉందన్నారు. ప్రజలకు రవాణా పరంగానే కాకుండా ఉపాధి, ఆదాయవృద్ధికి కూడా ఇదెంతో ఉపయోగపడనుందని చెప్పారు. తమ ప్రభుత్వం దేశానికే గర్వకారణంగా నిలిచే మూడు వంతెనలు నిర్మించిందని తెలిపారు.
"ముంబయిలో సముద్ర వంతెన, జమ్మూకశ్మీర్‌లో చినాబ్ వంతెన, పాంబన్ వంతెనలు అద్భుతమైనవి. ప్రపంచంలో అత్యంత ఎత్తైన వంతెనను చినాబ్ నదిపై, దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెనను ముంబయిలో, దక్షిణాదిలో రామేశ్వరం వద్ద వర్టికల్ రైల్వే వంతెనను నిర్మించాం. భారతరత్న అబ్దుల్ కలాం పుట్టిన గడ్డ రామేశ్వరం. టెక్నాలజీ, ఆధ్యాత్మికత కలగలిసిన పుణ్యభూమి" అని మోదీ పేర్కొన్నారు.

#### స్టాలిన్ గైర్హాజరు

మరోవైపు, పాంబన్ వంతెన ఆవిష్కరించిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి కేంద్రానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం గమనార్హం. కొత్త పాంబన్ వంతెనను ప్రధాని మోదీ ప్రారంభించిన సమయంలోనే మరోచోట ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ పాల్గొని ప్రసంగించారు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణతో న్యాయమైన డీలిమిటేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ విషయంలో రాష్ట్ర ప్రజలకు ఉన్న భయాలను తొలగిస్తానని ప్రధాని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ సీట్లలో తమ రాష్ట్ర వాటా శాతంలో మార్పు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2001లో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయి పాటించిన నిబద్ధతను నిలబెట్టుకోవాలని కేంద్రానికి సూచించారు.



### కన్నుల పండువగా భద్రాద్రి
# సీతారాముల కల్యాణం
### సీఎం రేవంత్ పట్టువస్త్రాల సమర్పణ, భారీగా తరలివచ్చిన భక్తులు

**భద్రాచలం, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం):** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆకాశమంత పందిరి.. భూదేవంత అరుగుపై.. మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణలు, రామ భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో సరిగ్గా మధ్యాహ్నం 12.13 గంటలకు భద్రాద్రి సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మిథిలా మండపంలో జరిగిన భద్రాద్రి రామయ్య పెళ్లిని తిలకించడానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ, విదేశాల నుంచి వేలాదిగా భక్తుల తరలివచ్చారు. మిథిలా స్టేడియంలో ఉదయం 10:30 గంటలకే కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మధ్యాహ్నం 12.30 గంటల వరకు కల్యాణ క్రతువు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే 12.03 నిమిషాలకు జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాములవారి శిరస్సుపై ఉంచారు. ఇది శుభ ముహూర్తం కాగా.. జగత్ కల్యాణ శుభ సన్నివేశం ఆవిష్కృతమైంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12.13 నిమిషాలకు రామయ్య సీతమ్మ మెడలో మాంగళ్య దారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక ఆ తర్వాత బ్రహ్మ బంధనం వేశారు.

# ట్రంప్‌కు షాక్
### ట్రంప్ గో బ్యాక్ అమెరికన్ల మెరుపు నిరసన




**న్యూయార్క్, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం):** యూఎస్ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు ఊహించని షాక్ తగిలింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలతో అమెరికన్లలో సైతం ఆందోళన నెలకొంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్య పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేస్తున్నారు. డోనాల్డ్ ట్రంప్ తో పాటు, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికన్లకు చేటు చేసేలా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

#### హ్యాండ్స్ ఆఫ్ పేరుతో ప్రజల ఆందోళనలు

ట్రంప్ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ హాండ్స్ ఆఫ్ పేరుతో ఆందోళనకు దిగారు. ట్రంప్ రెండవసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమెరికాలో జరుగుతున్న అతిపెద్ద ఆందోళన ఇది అని చెప్పవచ్చు. ఇక్కడ రాజకీయ వర్గాలలో కూడా ప్రస్తుతం ట్రంప్ కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన కార్యక్రమం చర్చనీయాంశంగా మారింది.



# భారత మత్స్యకారుల విడుదల
### మోదీ శ్రీలంక పర్యటన ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం):** మత్స్యకారుల విషయంలో భారత్, శ్రీలంకల మధ్య తరచూ వివాదాలు తలెత్తుతుంటాయి. తమ జలాల్లో వేట సాగిస్తున్నారంటూ భారత జాలర్లను కొలంబో నౌకాదళ సిబ్బంది అదుపులోకి తీసుకున్న సందర్భాలు అనేకం. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ తన శ్రీలంక పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య మత్స్యకారుల వివాదాలకు మానవతా దృక్పథంతో పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉందని చాటిచెప్పిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నడుమే సుహృద్భావ చర్యగా భారత్‌కు చెందిన 11 మంది జాలర్లను శ్రీలంక విడుదల చేసింది. శ్రీలంక పర్యటనలో భాగంగా శనివారం ఆ దేశ అధ్యక్షుడు కుమార దిసనాయకేతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే యూఏఈతో కలిసి ట్రింకోమలీని ఇంధన కేంద్రంగా అభివృద్ధి చేయడం, పవర్‌గ్రిడ్ ద్వారా అనుసంధానత వంటివి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

### సామాన్యుడి ఇంట్లో
# సీఎం రేవంత్ భోజనం



**సారపాక, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలోని చౌక ధరల దుకాణాల ద్వారా ప్రతిష్టాత్మకమైన "సన్న బియ్యం" పంపిణీ పథకం దేశంలోని పేద వర్గాలకు ఆహార భద్రత కల్పించడంలో ఇప్పటికే ఒక ప్రమాణాన్ని సృష్టించింది. అంతేకాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి భోజనం చేశారు. భద్రాచలం ఆలయ పట్టణంలోని ప్రసిద్ధ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి ఆచారాలకు హాజరైన తర్వాత, ముఖ్యమంత్రి.. సారపాక గ్రామంలోని సన్నబియ్యం పంపిణీ పథకం లబ్ధిదారులలో ఒకరైన బురం శ్రీనివాస్ ఇంటికి కారులో వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. శ్రీనివాస్ కుటుంబంతో కలిసి భోజనం చేశారు. భోజనం సమయంలో, వారి జీవన పరిస్థితుల గురించి సీఎం కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సన్న బియ్యంతో వండిన భోజనాన్ని రేవంత్ రుచి చూశారు. ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావులు సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన వంటకాలను ఆరగించారు.

# రబ్బర్ స్టాంప్ పాలన!
### ఆ 3 పార్టీలపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు



**కరీంనగర్, ప్రిల్ 6 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు ఎక్కుపెట్టారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పాలన పూర్తిగా భ్రష్టుపట్టించిందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు దిక్కు లేకుండా పోయిందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాప్‌లా మారిపోయారని.. రాష్ట్ర పాలనను జన్ పథ్, గాంధీ భవన్ ద్వారా నడిపిస్తున్నారని మండిపడ్డారు. మంత్రివర్గంలో ఎవరు ఉండాలో కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని పీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి అధికారాన్ని కాంగ్రెస్ హైకమాండ్ హస్తగతం చేసుకోవడం బాధాకరమని బండి సంజయ్ అన్నారు. తెలంగాణను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారని ఆరోపించారు. పాలనపై సీఎంకు పట్టులేదనడానికి హెచ్‌సీయూ భూముల వ్యవహారమే ఉదాహరణ అని అన్నారు. కాంగ్రెస్ పాలన అంతం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి మజ్లిస్ పార్టీకి ఓటేయాలని చూస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్‌ను మజ్లిస్‌కు అప్పగించేందుకు ఈ రెండు పార్టీలు పోటీపడుతున్నాయన్నారు.

# బాలరాముడికి 'సూర్యతిలకం'
### అయోధ్యలో అద్భుత దృశ్యం



**అయోధ్య, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం):** శ్రీరామ నవమి సందర్భంగా అయోధ్యలోని బాల రాముడి నుదుటిపై సూర్య తిలకం ఆవిష్కృతమైంది. ఈ ఘట్టాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయం లో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత వచ్చిన రెండో శ్రీరామ నవమి ఇది. స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై 'సూర్య తిలకం చూసి భక్తులు పరవశించారు.అయోధ్య ఆలయంలో గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు పడేందుకు మూడో అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకం వలే కన్పిస్తోంది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు దీనిని నిర్మించారు.


హెల్త్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న రెవరెండ్ అశోక్ కుమార్


వైద్య శిభిరంలో పాల్గొన్న ప్రజలు

బుద్వేల్ లోని షీడ్జ్ మెమోరియల్ మెథడిస్ట్ చర్చిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో 250 మంది కి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రెవరెండ్ అశోక్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆదిత్య సుందర గోపరాజు, డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ ప్రసాదరావు, డాక్టర్ కె.ఎస్ రాజు, డాక్టర్ అభిలాష లు పాల్గొన్నారు. జనరల్ కన్సల్టేషన్, డెంటల్, ఈసీజీ, ఈఎన్టీ, కంటి పరీక్షలు, మదుమేహం, రక్త పోటు పరీక్షలతో పాటు పలు రకాల వ్యాధులకు పరీక్షలు చేసి మందులను అందజేశారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం




## బాబుల్ రెడ్డి నగర్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించిన బస్తివాసులు**

**శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ ఇన్ఛార్జి పి కార్తీక్ రెడ్డి**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 6(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆదివారం బాబుల్ రెడ్డి నగర్ బస్తి వాసులు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బి ఆర్ఎస్ రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పాల్గొని కళ్యాణ వేడుకలను తిలకించారు. కార్తీక్ రెడ్డి ని దేవాలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ , మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, స్థానిక నాయకులు మైసిరెడ్డి , రాజేష్ యాదవ్, రాజు, అరుణ్ ముదిరాజ్ ,సురేష్ ముదిరాజ్ ,మహేష్ ,ఈశ్వర్, వెంకటేష్, ఉప్పల్ శీను, జగన్, శంకర్, సురేష్, గోపాల్ నాయక్, సోమ సందీప్, రవి ,కిషోర్, రాజ్ కుమార్, కార్తీక్ ముదిరాజ్ ,భాస్కర్, సునీల్ ,రామకృష్ణ ,నరేష్ ,మల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాలు


రాంబాగ్ రామాలయలో జరిగిన సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న నాయకులు


రాంబాగ్ రామాలయంలో జరిగిన కళ్యాణంలో పాల్గొన్న వనం శ్రీరామ్ రెడ్డి దంపతులు


రాజేంద్రనగర్ హరి హర క్షేత్రంలో జరిగిన సీతారాముల కళ్యాణం


చైతన్య విలాస్ కాలనీలోని రామాలయంలో కళ్యాణం


గుమ్మకొండ కాలనీలో...


పూజల్లో ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


వేంకటేశ్వర కాలనిలో


పూజల్లో రమేష్ చారి

బుద్వేల్, ఏప్రిల్ 6 ( ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ లో ఆదివారం శ్రీరామ నవమి సం దర్భంగా దేవాలయాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. కళ్యాణం, అన్నదానాలతో దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. రాంబాగ్ శ్రీ శ్రీరామచంద్ర స్వామీ దేవాలయంలో సీతారాముల కళ్యాణు ఎంతో ఘనంగా జరిగింది. చారిత్రాత్మక రాంబాగ్ రామాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హైదర్ గూడ , హైందవనగర్, రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం. బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామీ దేవాలయం, నేతాజీనగర్, వెంకటేశ్వర కాలనీ, కాటేదాన్ శ్రీ హనుమాన్ దేవాలయం, బవానీ కాలనీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంతో పాటు ఎన్పీపీటీఐ, డైరీఫామ్, న్యూ గ్రీన్ సిటీ తదితర ప్రాంతాలలో జరిగిన సీతారాముల కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద సం ఖ్యలో తరలివచ్చారు.

### రాంబాగ్ రామాలయంలో

అత్తాపూర్ రాంబాగ్ శ్రీ రామ చంద్రస్వామీ దేవాలయంలో దేవాలయం పూజారి ప్రభాకర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మూడువందల సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయంలో పురాతన శిల్పకళ ఉట్టిపడుతుంది. రామాలయ 0లో జరిగిన కళ్యాణ మహోత్సవంలో రాముల వారి తరపున స్థానిక నాయకులు వనం శ్రీరాం రెడ్డి- వనం అనురాధ, సీతమ్మ తరపున పురెందర్ రెడ్డి - జానకిలు కళ్యాణం జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### వెంకటేశ్వర కాలనీలో....

వెంకటేశ్వర కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయంలో ఉత్సవాల కమిటీ నిర్వాహకులు యాదిరెడ్డి ఆధ్వర్యంలో సీతా రాముల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సీతమ్మ వారి తరపున కొంపల్లి జగదీశ్- లక్ష్మీ దంపతులు, రాముల వారి తరపున నర్సిరెడ్డి స్వరూప దంపతులు పల్లి పెద్దలుగా వ్యవహరించారు. వారి నివాసాల నుంచి సీతా రాములను ఊరేగింపుగా కళ్యాణ మండపానికి తీసుకువెళ్లి కళ్యాణం నిర్వహించారు. వందల సంఖ్యలో భకుబిలు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బస్తీ పెద్దలు ఎస్.జైపాల్, దత్తు, సీహెచ్ క్రిష్ణాగౌడ్, పి.సుధాకర్ గౌడ్, కరుణాకర్ గౌడ్, బాలాజీ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హైదర్గూడలో.......

హైదర్ గూడ పబ్బతి ఆంజనేయ స్వామీ దేవాలయంలో ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం జరిగింది. ఈ వేడుకలలో ప్రణవ భక్త సమాజం అధ్యక్షుడు మోంద్ర నర్సింహ్మ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మ్యాడం రామేశ్వర్ రావు, నారగూడెం మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, ప్రణవ భక్త సమాజం సభ్యులు పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, కొండమీది హరినాథ్, ఎస్బి. హరినాథ్, జయానంద్ రెడ్డి సామాజిక కార్యకర్త మ్యాడు మదుసూదన్, తదితరులు పాల్గొన్నారు. సిరిమల్లె కాలనీకి చెందిన పెంటలు విజయ్ రెడ్డి ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో...

రాజేంద్రనగర్ లోని హరిహర క్షేత్రంలో ఆలయ ప్రధాన అర్చకులు అనంతాచార్యుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. నవీన్- స్వాతీ, రమేశ్ - రిషిత దంపతులు సీతారాముల కళ్యాణం చేయిం చారు. వందలాది మంది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగిం ది. బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామీ దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలను జరిపించారు. వివిధ దేవాలయాలలో జరిగిన కళ్యాణ మహోత్సవాలలో కార్పొరేటర్ ఎం సంగీత, వివిధ పార్టీల నాయకులు వై.హరగోపాల్, వై.శ్రీధర్, కరణం రఘు ముదిరాజ్, పెండ్యాల శ్రీధర్, దుంబాల ఉమారెడ్డి, డి.ఝాన్సీరెడ్డి, బాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పూజల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ :

మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలో జరిగిన సీతారాముల కళ్యాణం లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పాల్గొని పూజలు చేసారు.


శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న గ్రామస్తులు

## రామకృష్ణాపురం గ్రామంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

కొత్తకోట, ఏప్రిల్ 6(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఆదివారం గ్రామస్తులు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవంలో మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి భీమ్ రెడ్డి దంపతులు, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎం శేఖర్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, మూలమల్ల చక్రి గిరివర్ధన్ రెడ్డి లు కళ్యాణోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


శ్రీరామ నవమి వేడుకల్లో మూలమల్ల భీమిరెడ్డి దంపతులు

## ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న నలుగురు అరెస్ట్

రాజేంద్రనగర్, ఏప్రిల్ (ప్రభాత ఉదయం): ఆన్ లైన్ లో క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు ఈ నెల 1వ తేదీన కిస్మత్పూర్ లో అరెస్ట్ చేశారు. వారి బ్యాంకు ఖాతాలలో ఉన్న రూ. 19,872 లను ఫ్రీజ్ చేశారు. నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం వారిని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగిం చారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన వివరాలు ఈ విదంగా ఉన్నాయి. కిస్మత్పూర్ ప్రాంతంలో అన్ లైన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్నారని సమాచారం రావడంతో శంషాబాద్ ఎస్ఓటీ ఇన్స్పెక్టర్ సంజయ్ నేతృత్వంలోని పోలీసులు ఆ స్థావరంపై దాడి చేశారు. అక్కడ ఉన్న మొయినాబాద్ మండలం తోలుకట్ట ప్రాంతానికి చెందిన వడ్ల రవీం ద్రచారి(30), కిస్మత్పూర్ కు చెందిన మన్నె రాఘవేందర్(30), రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీకి చెందిన ఎం.అనంద్(27), కిస్మత్పూర్ కు చెందిన మద్దూరి సాయితేజ(23) లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వారి బ్యాంకు బాతాలలో ఉన్న రూ. 19372 లను ఫ్రీజ్ చేయించారు. ఆన్లైన్ యాప్ ద్వారా పరిచయంమై బేటింగ్ అడుతునా మని విచారణ లో ఒప్పు కున్నారు. కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


కాటేదాన్ లో బీజేపీ జెండా ఎగురవేస్తున్న అడికె రాజు


బీజేపీ జెండా ఎగరవేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాలు

బుద్వేల్, ఏప్రిలో(ప్రభాత ఉదయం): భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో ఆ పార్టీ నాయకులు పార్టీ జెండాలను ఎగురవేశారు. మైలార్దేవుపల్లి డివిజన్ కాటేదాన్ పార్టీ కార్యాలయ %ూ%, టీఎనీవోస్ కాలనీలలో ఆ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాన్రెడ్డి పార్టీ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### కాటేదాన్ లో..

కాటేదాన్ లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడికె రాజు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడురు ఆంజనేయులు, బొమ్మరాజు నర్సింహ్మ, అడికె మహేందర్, వెంకటరమణ. ఎన్ఎ.గన్, పి.సంతుగౌడ్, నర్సిరెడ్డి, జయరాం, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

### అత్తాపూర్ డివిజన్ లో....

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా ఆదివారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని అన్ని బూత్ లలో పార్టీ జెండాలను ఎగురవేశారు. డివిజన్ అధ్యక్షుడు సులిగె వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్, ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమ రయ్య, కాడెం సుదాకర్, షాబాద్ విజయ్కుమార్, నల్లింగ్ రమేశ్, జయానంద్రరెడ్డి, రావుల జగన్, సిద్దేశ్వర్, హరినాథ్. పి.వెంకట్ రెడ్డి, కాకులారం క్రిష్ణ. రాజు, రాజు పహిల్వాన్, శ్రీకాంత్ చారి, భరత్, విజయ్ లు పాల్గొన్నారు.


బీజేపీ జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ ఎం సంగీత

## శివరాంపల్లి మేడి బావి శ్రీ రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 6(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి మేడి బావి వద్ద శ్రీ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆదివారం శివరాంపల్లి కి చెందిన స్వర్గీయ సదాల చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు ఆనవాయితీగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకల్లో గ్రామస్తులు సమిష్టిగా ప్రతి ఏడాది శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కళ్యాణ ఉత్సవంలో డాక్టర్ మల్లెల సూర్య చరణ్ రెడ్డి, అశ్విని రెడ్డి దంపతులు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పి కార్తీక్ రెడ్డి, గ్రామ ప్రజా పొదుపు సంఘం అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు శాగ ప్రతాపరెడ్డి, పెండ్యాల చంద్రమోహన్, రావి చెట్టు యాదిరెడ్డి,పాల్గొన్నారు.


మేడి బావి వద్ద జరిగిన శ్రీరామ భూమి వేడుకల్లో పాల్గొన్న కార్తీక్ రెడ్డి


ఉత్సవమూర్తులను తీసుకెళ్తున్న యువ వైద్యులు డాక్టర్ అశ్విని రెడ్డి, డాక్టర్ మల్లెల సూర్య కిరణ్ రెడ్డి




## చలివేంద్రాలు వేసవిలో ప్రజలకు ఎంతో దోహదం

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 6(ప్రభాత ఉదయం) చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల వేసవిలో ప్రయాణికులకు ఎంతో దోహదపడుతుందని అత్తాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏం గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం అత్తాపూర్ డివిజన్ నంది ముసలాయగూడ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు బోయ రమేష్, గురు ఆధ్వర్యంలో చలివేంద్రం ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి , భాస్కర్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సర్దార్ హార్మిందర్ సింగ్ , నాగరాజు ,రవీందర్ గౌడ్ , రమాదేవి , యాదయ్య ,ఫరూక్ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


అనారోగ్యంతో మృతి చెందిన సెక్యూరిటీ గార్డ్ బి మారుతి కుమార్

## మృతి చెందిన మారుతి కుమార్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి సెక్యూరిటీ గార్డులు



రాజేంద్రనగర్, ఏప్రిల్ 6(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతి పేటకు చెందిన బి మారుతి కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న బి మారుతి కుమార్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మారుతి కుమార్ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నారు. మృతి చెందిన మారుతి కుమార్ కుటుంబానికి తోటి సెక్యూరిటీ గార్డులు అండగా నిలిచారు. మారుతి కుమార్ అంత్యక్రియలకు విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. సెక్యూరిటీ గార్డుల అసోసియేషన్ ప్రతినిధులు సన్నీ, రాము, బాలయ్య లో గత కొన్ని సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు అండగా నిలుస్తున్నారు.

# రాజేంద్రనగర్‌లో జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్

## ఫ్రెండ్స్ క్రికెట్ అసోసియేషన్ పేరుతో టోర్నమెంట్ నిర్వహిస్తున్న జర్నలిస్టులు

## జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు సైతం ఆటల పోటీలు





టీ షర్ట్‌లను ఆవిష్కరిస్తున్న సీనియర్ జర్నలిస్టులు మ్యాడమ్ మధుసూదన్, మురళీధర్ అమరనాథ్‌లు



కెప్టెన్లు వర్కాల చందు, యు శ్రీకాంత్‌లను అభినందిస్తున్న సీనియర్ జర్నలిస్టులు



పోటీలకు అన్ని విధాలుగా సహకరిస్తున్న మేకల దామోదర్ రెడ్డి

బుద్వేల్, ఏప్రిల్ 6(ప్రభాత ఉదయం): ఫ్రెండ్స్ క్రికెట్ అసోసియేషన్ రాజేంద్రనగర్ జర్నలిస్టు ల ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేది సోమవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నారు. మహిళల కు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ ఆటలతో పాటు చిన్నారులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని నిర్ణయిం చడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా సీనియర్ పాత్రికేయులు మ్యాడం మధుసూదన్, మురళీధర్ అమరనాథ్ లు వ్యవహరిస్తున్నారు. క్యాప్టెన్ లు గా యు. శ్రీకాంత్, వర్కాల చందులు ఉన్నారు. పోటీల నిర్వహణ కు పాత్రికేయులు మేకల దామోదర్ రెడ్డి అన్ని విధాలుగా సహకరిస్తూ చేయుతనందిస్తున్నారు. , బచ్చు అంజయ్య గుప్తా, కరుణాకర్, ఎ . భీమయ్య, ఎం ప్రేమ్ రాజ్, బుడిగెల బాబూరావు , ఎం బాలసుబ్రమణ్యం, గద్దె యాదగిరి, సుదర్శన్ గౌడ్ లతో పాటు మిగతా సభ్యులు సహకరించారు.



### ఘనంగా సీతారాముల

# కళ్యాణ మహోత్సవం

#### మాధవి నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు

#### రాముడు యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో...

రాజేంద్రనగర్,ఏప్రిల్06 (ప్రభాత ఉదయం):సీత రాముల మహోత్సవాలు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాధవి నగర్ కాలనీలో శ్రీరామనవమి మహోత్సవాలు మాధవి నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాముడు యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా వి.రాముడు యాదవ్ మాట్లాడుతూ..సీతారాముల కళ్యాణం మహోత్సవాని ఇంత ఘనంగా విజయవంతం చేసిన మాధవి నగర్ ఉత్సవ కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.వచ్చే సంవత్సరం నాటికి శ్రీ కోదండ రామాలయం నిర్మాణం పూర్తి చేస్తామని కమిటీ సభ్యుల సమక్షంలో నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,మాధవి నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాయి ట్యుటోరియల్ 15వ వార్షికోత్సవం

#### విధ్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు శిక్షణ సంస్థలు ఎంతో ఉపయోగపడతాయి. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

#### నామమాత్రం రుసుముతో నాణ్యమైన విధ్యను అందిస్తున్నాం. భాను గౌడ్





ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డీ లను సన్మానిస్తున్న భాను గౌడ్



నృత్యం చేస్తున్న కోట్ల సాత్విక



ప్రకాష్ గౌడ్‌కు పువ్వుతో స్వాగతం పలుకుతున్న బేబీ యశస్విని







సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలువురు విద్యార్థులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 ( ప్రభాత ఉదయం) విధ్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు బోధన, శిక్షణ సంస్థలు ఎంతో ఉపయోగపడతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో జరిగిన శ్రీ సాయి ట్యుటోరియల్ 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి దిశా నిర్దేశం చేస్తూ భావి భారత పౌరులు గా తీర్చిదిచ్చేందుకు ఇలాంటి శిక్షణ సంస్థలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రధానంగా మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలో అత్యధికంగా పేదలు ఉండే బాబుల్ రెడ్డి నగర్, బృందావన్ కాలనీ, మైలార్ దేవుపల్లి ప్రాంతాలకు చెందిన విద్యార్థులు శ్రీ సాయి ట్యుటోరియల్ లో శిక్షణ పొంది రాణిస్తున్నారని అన్నారు. నామ మాత్రం ఫీజులు తీసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఎంతో సంతోషకరమని శ్రీ సాయి ట్యుటోరియల్ యాజమాన్యాని అభినందించారు. నేటి సమాజం లో కొందరు ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలు నడుపుతున్నారని విధ్యను సేవా మార్గంలో నడపాలని సూచించారు. డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ, చిన్న చిన్న ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు రాణిస్తున్నారని.... అందుకు శ్రీ సాయి ట్యుటోరియల్ లాంటి శిక్షణ, బోధన సంస్థలో రాణిస్తున్న విద్యార్థులే నిదర్శనమని అన్నారు. అది నా డివిజన్లో ఉండడం ఎంతో సంతోషకరమని అన్నారు. పేద విద్యార్థులకు చేయూతనిచ్చే విద్యాసంస్థలకు ప్రజా ప్రతినిధులుగా మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సూచించారు. అంతకుముందు శ్రీ సాయి ట్యుటోరియల్ యజమాని భాను గౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలను వేదిక పైకి ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. అనంతరం విద్యార్థుల చేత పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పాటలు పాడుతూ... ఆటలాడుతూ.... వివిధ వేషధారణతో తల్లిదండ్రులతోపాటు అతిథులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ట్యుటోరియల్ సిబ్బందితో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రేమగౌడ్, గట్టయ్య, ధనుంజయ్, బిఆర్ఎస్ యువ నాయకులు రాము యాదవ్, బీజేపీ నాయకులు రావుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



### కాళికానగర్ కాలనీలో

### సీతారాముల కళ్యాణం మహోత్సవం

రాజేంద్ర నగర్,ఏప్రిల్ 06(ప్రభాత ఉదయం)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాళికానగర్ కాలనీలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు సీతారాముల కళ్యాణం శోభాయమానంగా నిర్వహించడం జరిగింది.ఈ శుభ కార్యక్రమానికి భక్తులు తండలుగా కదిలి వచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐదువేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ కళ్యాణ కార్యక్రమంలో సీతాదేవి తరపున నుండి బొర్రా అభిలాష్ ముదిరాజ్ దంపతులు శ్రీరాముని తరపున దంతరమని ప్రవీణ్ దంపతులు ఇంకా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి వివిధ తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది సుమారు 5000 మంది భక్తులు అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్దలు గోపాల్ ముదిరాజు,మాజీ సర్పంచ్ హరికృష్ణ,సందీప్ ముదిరాజ్, భాస్కర్,సంపత్ గౌడ్,చందు, ప్రకాష్,అశోక్ రెడ్డి,అజయ్, సతీష్,కావలి పాండు,మధుసూదన్ రెడ్డి,యాదయ్య, భూమయ్య, తేజ,మహేష్,ప్రశాంత్,సంతోష్,శశి యువకులు పాల్గొన్నారు





## కన్నుల పండుగగా సీతారాముల కల్యాణ మహోత్సవం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం) వాడ వాడల శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ గా జరిగింది. ఆదివారం శ్రీ రామనవమిని పురస్కరించుకొని సూరారం డివిజన్ పరిధిలో ని పలు కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కల్యాణ మహోత్సవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షుడు కూన రాఘవేందర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ నాయకులు గొల్ల జాన్ ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్త మానవాళి సుఖసంతోషాలతో, అష్టశ్వర్యలతో తులతూగాలని, డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని కోరుకొని, అందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ (బిల్లా), చిల్కా, దిలీప్, జగన్ రెడ్డి, చింటు, శరణ్, లక్ష్మా రెడ్డి, కిరణ్, ఉదయ్, దేవేందర్, భాను గౌడ్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేర్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో హర్షవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, ఓబీసీ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, ఏఎంసి మెంబర్ రాజేందర్, రేష్మ,, బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు నరసింహ చారి, నరసింహ, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, శ్రీధర్ చారి, మామూలుద్దీన్, మరియు ముఖ్య నాయకులు పాల్గొని జిల్లా అధ్యక్షులు కి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎల్లమ్మ బండలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా గణేష్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం) శ్రీరామ నవమి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్, ఆశానగర్ లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు, రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని, అబద్ధం ఆడలేదని, ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం అని అన్నారు. ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు మన అందరిపైన సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## లోకానికి ఆదర్శప్రాయుడు, ఏకపత్ని వ్రతుడు శ్రీరామచంద్రుడు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం) ఏకపత్నివ్రతుడు, లోకానికి ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ లోని సంగీత్ నగర్, హనుమాన్ నగర్, ప్రగతినగర్, ఆస్బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్, పాపారాయుడు నగర్ ల లోని మందిరాలలో నిర్వహించిన శ్రీ సీత రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని రాష్ట్ర ప్రజలందరికీ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర రెడ్డి, శివకుమార్, మాచర్ల విష్ణు, రఘు గౌడ్, ఆంజనేయులు, కన్నారావు, గణేష్, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా రాములోరి కల్యాణోత్సవం

### ప్రధాన ఆలయాలకు పోటెత్తిన భక్త'జనం
### జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగిన ఊరూవాడా
### వేడుకగా ఊరేగింపులు - భక్తులకు అన్నదానాలు

గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 6(ప్రభాత ఉదయం)జిల్లా వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను ఆదివారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్‌కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు.



నదీ అగ్రహారంలోని రామాలయంలో కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

వేదికపైకి చిద్విలాసం చిందిస్తూ శ్రీరాముడు, సిగ్గుల మొగ్గలా సీతమ్మ వారు వధూవరులై చేరారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో వేదమంత్రో చ్ఛారణలు, పెళ్లిమంత్రాలు, మంగళవాయిద్యాల మేళతాళా లు, భక్తుల జైశ్రీరామ్ నినాదాల నడుమ వేదపండితులు మాంగళ్యధారణ గావించారు. దంపతులుగా స్వామి, అమ్మ వార్లు చిరునవ్వులు చిందిస్తూ భక్తులను అనుగ్రహించారు. కల్యాణోత్సవానికి హాజరైన జంటలకు అర్చకులు స్వామి, అమ్మ వారి తలంబ్రాలు, కంకణాలు కానుకగా అందించా రు. కన్నుల పండువగా జరిగిన కల్యాణ క్రతువును గాం చేందుకు పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం నిర్వహించి న అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో జిల్లా కేంద్రంతో పాటు, పట్టణాలు, మండల కేంద్రాలలో, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది.



## చెన్నూర్ పట్టణ బీజేపీ కార్యాలయంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చెన్నూర్, ఏప్రిల్ 06. (ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ రోజు చెన్నూర్ పట్టణ బీజేపీ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ జెండాను పట్టణ బీజేపీ అధ్యక్షులు జాడి తిరుపతి చెన్నూర్ పట్టణ బీజేపీ నాయకులతో కలిసి ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ బీజేపీ అధ్యక్షులు జాడి తిరుపతి మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి ఈ రోజుకి 45 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అప్పుడు భారతీయ జనతా పార్టీ ఇద్దరు ఎంపీలతో స్టార్ట్ అయి ఈరోజు భారతదేశంలో మూడవసారి బిజెపి పార్టీ గెలిచి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ని మరియు వారి యొక్క మంత్రిత్వ బృందాన్ని అభినందిస్తూ ఈరోజు భారతదేశం ప్రపంచంలోనే ఒక శక్తివంతమైన దేశంగా ఎదిగింది అంటే అది భారతీయ జనతా పార్టీ వల్లనే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు బత్తుల సమ్మయ్య, భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకల కన్వీనర్ కేవీఎం శ్రీనివాస్ రావు, చెన్నూరు పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మ శ్రీపాల్, పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు కైత రాజేశ్వర్, మాణిక్ రౌత్ శంకర్, కార్యదర్శిలు బొజ్జ పోచన్న,కొత్తూరు దుర్గాప్రసాద్, దాసరి రాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు మద్ద మధు, పట్టణ బూత్ అధ్యక్షులు తోట సాయికుమార్, మానిశెట్టి మహేష్, సతీష్, రాస మల్ల సంతోష్ ,ఎడ్ల స్వరూప రాణి, కర్ని వెంకట్ మరియు తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మపల్లి దేవాలయం వద్ద లెన్స్ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం

శంషాబాద్, ఏప్రిల్ 6( ప్రభాత ఉదయం) శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయం అమ్మపల్లి లో లిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు సాధారణ చికిత్సలతో పాటు అత్యవసర చికిత్సలు అందజేయడానికి వీటిని ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి ఎండి రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామనవమి సందర్భంగా వేలాది మంది భక్తులు తరలి వస్తారని వాళ్లందరికీ ఉచితంగా హెల్త్ చెకప్ చేయడంతో పాటు మందులు పరీక్షలు చేసి హెల్త్ పరమైన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామరాజు. డాక్టర్ల బృందం గోవర్ధన్. అనురాధ. సంతోష్ శ్వేత . స్మిత తదితరులు పాల్గొన్నారు




## మార్కండేయ నగర్‌లో ఘనంగా శివ పంచాయతన దేవాలయం మూడవ వార్షికోత్సవం

### ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం





రాజేంద్రనగర్, 6 ఏప్రిల్ (ప్రభాత ఉదయం): మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ శ్రీ శివ పంచాయతన స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచి దేవత మూర్తులకు విశేష అభిషేకాలు నిర్వహించి... వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. దేవతమూర్తుల అలంకరణ అనంతరం హోమం, పూర్ణాహుతి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గద్దె కృష్ణ మాట్లాడుతూ....స్వామికి అర్చనా, అభిషేకాలు, హోమం చేయడం జరిగిందని కావున భగవంతుడు గ్రామస్తులందరినీ ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండే విధంగా చూడాలని, కాలనీ ప్రజలందరూ అభివృద్ధి చెందుతూ ఐక్యంగా ఉండాలని అన్నారు. పూజ కార్యక్రమాలలో గద్దె యాదగిరి, పగిడిమర్రి సూర్యనారాయణ, తిరునగర్ గోపాల్, వర్కాల చందు, మునగపాటి విష్ణు, కోటా శ్యామ్, కైర కొండా శంకర్, కోట పవన్, భాస్కర్, మల్లేష్, మధు గౌడ్, ధనంజయ్, నవీన్,చింటూ రెడ్డి, అరుణ్ రెడ్డి, శివా, శశిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సీతారాముల కళ్యాణం

కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇవాళ జరిగిన సీతారాముల వివాహ వేడుకను భక్తులు కనులారా వీక్షించి, తన్మయత్వం పొందారు. ఏటా కాలనీ వాసులమంతా కుల, మతాలకు అతీతంగా కల్యాణోత్సవం జరుపుకుంటామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.



## పాతబస్తీ దూద్ బౌలీలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

చార్మినార్, ఏప్రిల్ 6(ప్రభాత ఉదయం) పాతబస్తీ దూద్ బౌలి మహరాజ్ గంజ్ లోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ఆదివారం శ్రీ రామ నవమి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య కార్యక్రమం లో పోచమ్మ మందిరం కమిటి అధ్యక్షులు సుంకరి హనుమంత రావు,దేవాలయం ధర్మకర్త సింగం హనుమంత రావు, సీనియర్ టిడిపి నాయకులు రవీందర్ గౌడ్,నాగరాజు దంపతులు,సుధాకర్ దంపతులు,శైలజ దంపతులు. శేఖర్ దంపతులు. పూ జారి సత్యనారాయణలు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామాజికవేత్త చుక్క సుదర్శన్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6(ప్రభాత ఉదయం) గద్వాల మాజీ ఎమ్మెల్యే డీకే భరతసింహ్మారెడ్డి జన్మ దిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నదీఅగ్రహారంరోడ్డులోని శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేకు ప్రముఖ సామాజికవేత చుక్క సుదర్శన్ రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలతో పాటు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలువురు మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## శ్రీరాముడి జీవితం అందరికి ఆదర్శనీయం

### రాముని సుగుణాలు, అచరణీయం, అనుసరణీయం
### సకల గుణాభిరాముడు, పితృవాక్య పరిపాలకుడు, మనందరికీ ఆదర్శప్రాయుడు ఆ శ్రీరామచంద్రుడు
### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 6 (ప్రభాత ఉదయం) శ్రీరామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం లో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుంది. జీవితకాలంలో ఎదురయ్యే అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ సుఖదుఃఖాల అనుభూతులను పొందుతూ ఒక ఆదర్శమయ జీవనాన్ని ఎలా కొనసాగించాలో శ్రీ రామకథ మనకు తెలియజేస్తుంది అని అన్నారు. యువతకు ఇదే ప్రేరణ, ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తు, శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని, సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, ప్రసన్న కుమార్, శంకర్ నాయక్, గజానంద్ శేఖర్, మహేందర్, భరత్, రాము గౌడ్, ప్రవీణ్, రవి, సంధ్య, కౌసల్య, రేణుక, రేష్మ, కల్పన, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ ఆరాధ్య దైవం శ్రీ సీతారాముల స్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



### శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ప్రకాష్ గౌడ్

శంషాబాద్,ఏప్రిల్ 6( ప్రభాత ఉదయం) శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. శంషాబాద్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ అమ్మపల్లి దేవాలయం తో పాటు చిన్న గోల్కొండ గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం. మధుర నగర్ ఆర్.బి నగర్ సిద్ధాంతి. కిషన్ గూడా తదితర ప్రాంతాల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నీరటి తన్వి రాజు ముదిరాజ్. కోడిగంటి చంద్రారెడ్డి. దూడల వెంకటేష్ గౌడ్. కొలను మహేందర్ రెడ్డి . గుర్రం చిన్న అనంతరెడ్డి. మేకల వెంకటేష్ ముదిరాజ్. పారేపల్లి శ్రీనివాస్ గౌడ్. ఎదిరిపాటి ప్రవీణ్ గౌడ్. గుర్రం విక్రం రెడ్డి. అనగోనే శ్రీకాంత్ గౌడ్. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY.** **“RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608